# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 333 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.02.04.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## నేటి నుండి తెలంగాణలో సన్నబియ్యం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 01**

నేటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ షురూ కానుంది. రెండు రోజుల క్రితం హుజూర్ నగర్ వేదికగా ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి చేతుల మీదుగా లాంఛనం గా ప్రారంభమైంది సన్నబి య్యం పంపిణీ. నేటి నుంచి హైదరాబాద్ మినహా అన్ని జిల్లాల్లో షురూ కానుంది. రాష్ట్ర జనాభాలో 85శాతం మంది పేదలకు ప్రజాపంపి ణీ వ్యవస్థ కింద నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ కానుంది. రాష్ట్రంలో రేషన్ పంపిణీలో విప్లవాత్మక మార్పు నేటి నుంచి ప్రారంభం కానుంది. హైదరాబాద్ మినహా అన్ని జిల్లాల్లో రేషన్ షాపుల ద్వారా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ షురూ కానుంది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయను న్నారు. ఉగాది పండగను పురస్క రించుకుని మార్చి 30వ తేదీన సూర్యపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభం అయ్యింది. సోమవారం రంజాన్ పర్వదినం అనంతరం 1వ తేదీ ద్రుష్ట్యా మంగళవారం ఉత్సాహ భరిత వాతావర ణంలో ఆయా జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణీ చేసేందుకు పౌరసరఫరాల శాఖ రంగం సిద్ధం చేసింది.

## గాంధీ మునిమనవడి పిటిషన్ కొట్టివేత



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

న్యూఢిల్లీ : సబర్మతి ఆశ్రమం ఆధునికీకరణ అంశంపై మహాత్మా గాంధీ మునిమనవడు తుషార్ గాంధీ వేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. దీనిని భావోద్వేగాలతో ముడిపెట్టద్దని సూచించింది. గుజరాత్ అహ్మదాబాద్‌లోని సబర్మతి ఆశ్రమాన్ని రూ.1200 కోట్లతో ఆధునికీకరించాలని గతంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దానిని 2022లో గుజరాత్ హైకోర్టు సమర్థించింది. అయితే తుషార్ గాంధీ ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. గుజరాత్ ప్రభుత్వ ప్రతిపాదిత ప్రాజెక్టు ఆశ్రమం టోపోగ్రఫీ మారిపోతుందని, నైతికత దెబ్బతింటుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్ విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది.

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో పిటిషన్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ఏప్రిల్ 1**

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో పిటిషన్ ధాఖలైంది, ఆ భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటిం చాలని కోరుతూ వట ఫౌండేషన్ అనే స్వచ్ఛంధ సంస్థ తెలంగాణ హైకోర్టులో మంగళవారం పిటిషన్ దాఖలు చేసింది. హైదరాబాద్ హెచ్‌సీయూ భూముల అంశం ప్రస్తుతం రాజకీయ టర్న్ తీసుకుంది. ఈ భూములు ప్రభుత్వా నివేనని టీజీఐఐసీ సోమ వారం ప్రకటన విడుదల చేసింది. హెచ్‌సీయూలో సర్వే నిర్వహించలేదని ఆ సంస్థ రిజిస్ట్రార్ ప్రకటించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఈ 400 ఎకరాలను 2003లో అప్పటి ప్రభుత్వం ఐఎంజీ భారత్ అనే కంపెనీకి కేటాయించింది. అయితే ఈ భూమిపై న్యాయపోరాటం చేసి ఈ భూమిని స్వాధీనం చేసు కున్నామని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించారు. అయితే ఈ భూమితో హెచ్‌సీయూకు ఎలాంటి సంబంధం లేదని కూడా ప్రభుత్వం చెబుతోంది. ఈ భూమిని విక్రయించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. హెచ్ సీ యూలోని విద్యార్థి సంఘాలు కూడా ఈ భూ మల విక్రయాన్న నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు.

## రేపు లోక్ సభ ముందుకు వక్ఫ్ బిల్లు



**న్యూఢిల్లీ నివాస్ న్యూస్ ఏప్రిల్ 1**

బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న వక్ఫ్ బిల్లు ఏప్రిల్ 2 న లోక్ సభలో ప్రవేశ పెట్టనున్నట్లు సమాచారం. 2024 ఆగస్టులో సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) పరిశీలనకు వెళ్లిన వక్ఫ్ బిల్లుపై ఇదివరకు లోక్ సభలో ప్రవేశపెట్టిన సంద ర్భంగా ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో వ్యతిరేకతను తెలిపాయి. సవరించిన వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టే ముందు ప్రతిపక్ష ఇండియా కూటమి నాయకులతో సీనియర్ బీజేపీ మంత్రులు చర్చలు జరిపే అవకాశం ఉందని వర్గాలు తెలిపాయి. ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ 4వ తేదీతో ముగియనున్నాయి. ఆలోగా వక్ఫ్ బిల్లు లోక్‌సభ, రాజ్యసభలో ఆమోదం పొందాల్సి ఉంటుంది. కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ సవరించిన వక్ఫ్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేం దుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

## వివాదాస్పద నిత్యానంద స్వామి మృతి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 01**

వివాదాస్పద స్వామి నిత్యానంద రెండు రోజుల కిందట మృతి చెందారనే వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవు తోంది. నిత్యానంద సోదరి కుమారుడు సుందరేశ్వరన్ పేరుతో ఓ వీడియా చక్కర్లు కొడుతోంది. ఈ వీడియోలో జీవితాంతం హిందూ ధర్మం కోసమే నిత్యానంద పోరా టం చేశారని తెలిపారు. అయితే, ఇందులో నిజం ఎంత అనేది మాత్రం ఇంకా తెలియరాలేదు. ఆయన చివరిసారిగా మహాశివరాత్రి రోజున జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వీడియో అప్పట్లో వైరల్ అయింది. అయితే, సాంకేతిక లోపం కారణంగా ఆ ప్రసంగం మధ్యలో అక స్మాత్తుగా నిలిచిపోయింది. అప్పటి నుంచి ఎలాంటి సత్సంగలు నిర్వహించ లేదు. ఈ క్రమంలో ఆయన చనిపోయాడనే వార్త ఊహా గానాలకు ఆజ్యం పోసింది. ఆయన ఎలా చనిపోయి నట్టు పలు మీడియాల్లో కథనాలు వెలువడుతు న్నా.. కారణం ఏంటి? అనేది మాత్రం చెప్పడం లేదు. ఏప్రిల్ 1 కావడంతో ఫూల్స్‌ను చేయడానికి ఇలా పుకార్లు పుట్టించారా? అనే అనుమానం కూడా కలుగుతుంది. తరుచూ వివాదాలతో వార్తల్లో నిలిచిన నిత్యా నంద.. తనను తాను ఆధ్యాత్మిక గురువుగా చెప్పుకుంటూ అనేక చట్టవ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటు న్నారు.

# పేదల నేస్తం కాంగ్రెస్ హస్తం!

**ములుగు నివాస్ న్యూస్ ఏప్రిల్ 1**



ములుగు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జన్ను రవి మీడియాతో మాట్లాడుతూ, నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభమవడం దేశ చరిత్రలో గుర్తుండిపోయే ఘట్టమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆకలి తీర్చేందుకు తీసుకొచ్చిన ఈ పథకం మరోసారి కాంగ్రెస్ పార్టీ పేదల పెన్నిధిగా నిలిచినట్లు నిరూపించిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అనేది మాటకు కట్టుబడి, ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే ప్రజాప్రభుత్వం. నేటి నుండి ప్రారంభమైన సన్న బియ్యం పంపిణీ పథకం పేదలకు ఉగాది కానుక," అని జన్ను రవి పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పీడీఎఫ్ బియ్యం మిల్లర్లు రీసైక్లింగ్ చేసి కోట్ల రూపాయలు దోచుకున్నారని, అందుకు ఆ ప్రభుత్వం సహకరించిందని తీవ్ర విమర్శలు చేశారు. ఈ పథకాన్ని రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి సీతక్క చేతుల మీదుగా రేపు అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే, ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ధనము నరకానికి దారి
దయ గలవానికి బంగారమూరి
పొదువ లేని వానికి పొదువివ్వ వే
పూదండ నరకార్ణవమున

పేదల ఆకలి తీర్చే దిశగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కృషిని ఈ వేమన పద్యం స్పష్టంగా వివరిస్తుంది. పేద ప్రజల కోసం నిలబడే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని చాటిచెప్పే విధంగా ఈ సన్న బియ్యం పథకం నిలిచిపోతుంది. పేదల ఆకలి తీర్చడమే కాదు, వారి జీవితాల్లో వెలుగు నింపే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని నేతలు హామీ ఇచ్చారు.

ఆచార మత మన్నించవయ్యా
నీచ మత మిదుట నీరర్ప వయ్యా
దాచిన ధనము దండగవయ్యా
దాచిన ధనము దజ్జేయ వే

ఈ పద్యం కాంగ్రెస్ ప్రభుత్వ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. పేదల కోసం నిధులను దాచిపెట్టకుండా వారికి అందించడమే నిజమైన ప్రజా పాలన అని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపిస్తోంది. ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ప్రజల మన్ననలు పొందుతుందని నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలులోకి తెచ్చినట్లు, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చేందుకు అంకితభావంతో పని చేస్తున్నట్లు నేతలు స్పష్టం చేశారు. ఈ పథకానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని, పేదల ఆకలి తీరనుంది అని హర్షం వ్యక్తం చేశారు.

# త్వరలోనే భారత్ కు వస్తా సునీత విలియమ్స్

## అంతరిక్షం నుంచి ఇండియా అద్భుతంగా కనిపించింది సునీతా విలియమ్స్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ఏప్రిల్ 01**



దాదాపు 9 నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకు పోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలి యమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ ఇటీవలే భూమి మీద సురక్షితంగా అడుగుపెట్టారు. తాజాగా నాసా నిర్వహిం చిన ప్రెస్ కాన్ఫరెన్స్ లో అంతరిక్షంలో అనుభవాల ను వీరు పంచుకున్నారు. అంతరిక్షం నుంచి భారత్ ఎలా కనిపించిందనే ప్రశ్నకు సమాధానంగా చాలా అద్భుతంగా కనిపించిందని సునీత చెప్పారు. తాము హిమాలయాల మీద నుంచి వెళ్లిన ప్రతి సారి... మంచు పర్వతాల అందాలను విల్మోర్ కెమెరాలో బంధించారని సునీత తెలిపారు. హిమాలయాలు అత్య ద్భుతం అని చెప్పారు. గుజరాత్, ముంబై వంటి ప్రాంతాల మీద నుంచి వెళుతున్నప్పుడు తీరం వెంబడి ఉండే మత్స్యకా రుల పడవలు తమకు సిగ్నల్ మాదిరి పని చేసేవని అన్నారు. భారత్ కు వచ్చే అంశం గురించి సునీత మాట్లాడు తూ... తన తండ్రి పుట్టిన దేశానికి త్వరలోనే వెళ్లాల నుకుంటున్నానని చెప్పారు. ఇండియాలో ఉన్న బంధు వులు, ప్రజల తో ముచ్చటిం చాలని. వారితో తన అను భవాలను పంచుకోవాలని ఉందని అన్నారు. భారత్ ఒక గొప్ప ప్రజాస్వామ్య దేశమని కొనియాడారు. అంతరిక్ష రంగంలో విజయాలు సాధిస్తున్న దేశాల సరసన నిలుస్తున్న దేశమని కితాబునిచ్చారు. తనలో భారత్ మూలాలు ఉండటం తనకు ఎంతో గర్వంగా ఉందని చెప్పారు.

# వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నాయి

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 1**



ఈ మేరకు భారత ప్రభుత్వ ఉక్కు మంత్రిత్వశాఖ ప్రతినిధి బృందం సోమవారం సీఎం చంద్రబాబుతో సమావేశమైంది. సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం(ఎస్పీఎఫ)తో ప్లాంట్‌కు భద్రత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చినందుకు సీఎంకి కృతజ్ఞతలు తెలిపారు. స్టీల్ ప్లాంట్ పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించడం, ప్రస్తుతం పనిచేస్తున్న రెండు బ్లాస్ట్ ఫర్నెసలతోపాటు మూడో ఫర్నెసను కూడా తిరిగి ప్రారంభించడం వంటి అంశాలను ప్రతినిధి బృందంతో సీఎం చర్చించారు. ప్లాంట్‌కు పూర్వవైభవం తీసుకురావడానికి అవసరమైన సాయాన్ని రాష్ట్రప్రభుత్వం అందిస్తూనే ఉంటుందని హామీ ఇచ్చారు. సమావేశంలో ఉక్కు శాఖ కార్యదర్శి సందీప్ పాండే, జాయింట్ సెక్రటరీ అభిజిత్ నరేంద్ర, ఎన్ఎండీ సీఎండీ అమితవ ముఖర్జీ పాల్గొన్నారు.

## బాణసంచా కర్మాగారంలో పేలుడు - 13 మంది మృతి

బనస్కంతా(గుజరాత్):నివాస్ న్యూస్ ప్రతినిధి ఓ బాణసంచా కర్మాగారంలో పేలుడు సంభవించి 13 మంది మృతి చెందిన దుర్ఘటన మంగళవారం గుజరాత్ రాష్ట్రం బనస్కంతా జిల్లాలో జరిగింది. ఈ ప్రమాదంలో పలువురు గాయపడ్డారు. శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు తెలుస్తుంది. దీసా పారిశ్రామిక ప్రాంతంలోని ఓ కర్మాగారంలో ఈరోజు ఉదయం సంభవించిన పేలుడు ధాటికి ఫ్యాక్టరీ పైకప్పు కూలిపోవడంతో పలువురు కార్మికులు, వారి కుటుంబసభ్యులు కూడా శిథిలాల్లో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# సన్నబియ్యం పేదప్రజలకు వరం





**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ**

పాండురంగాపురంలో సన్న బియ్యం పంపిణిని ప్రారంభించిన కొత్వాల. సన్న బియ్యం పంపిణి పేదప్రజలకు ఒక వరం అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురంలో తెల్ల రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా సన్న బియ్యం పంపిణి పథకాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఎన్నికల ఆరు గ్యారంటీలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం చౌక దుకాణాలలో గతంలో పంపిణి చేస్తున్న దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్ధానాలను ఒక్కోటిగా నెరవేరుస్తున్నదని కొత్వాల అన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డుల పంపిణి చేయడానికి కసరత్తు జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సుకై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వున్నదని అన్నారు. రాష్ట్ర ప్రజలు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ సుంకర శ్రీనివాసులు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ నళిని, మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ మాజీ డైరెక్టర్ ఆడెపు చిన్న వెంకట్రామయ్య, మాజీ సర్పంచ్ అజ్మీరా జగదీష్, కాంగ్రెస్ నాయకులు ఎస్విఆర్కె ఆచార్యులు, పైడిపల్లి మహేష్, వై. వెంకటేశ్వర్లు,సామా వెంకట్ రెడ్డి,మల్లం వెంకన్న,కందుకూరి రాము,పులి సత్యనారాయణ, ఇస్లావత్ లాలు, ఉండేటి శాంతివర్ధన్, షేక్ షఫి,పాకలపాటి రోశయ్య చౌదరి, వాంకుడోత్ చిన్న వీరు,బానోత్ సక్రు, గుగులోత్ భద్రి, బానోత్ లీల,జక్కుల యలమంచమ్మా, తదితరులు పాల్గొన్నారు.

# ఏం చేసినా జగన్ ను విడిచి వెళ్లనుపేర్ని నాని



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 1**

కూటమి ప్రభుత్వం తమపై పాల్పడుతున్న కక్ష సాధింపు చర్యలకు భయపడేది లేదని వైసీపీ నేత పేర్ని నాని అన్నారు. ఎన్ని వేధింపులకు గురిచేసినా జగన్ను విడిచివెళ్లనని స్పష్టం చేశారు. స్వయనా కూటమి మంత్రి వెళ్లి బియ్యాన్ని పట్టుకున్నా ఎలాంటి క్రిమినల్ కేసులు పెట్టలేదని విమర్శించారు. కాగా పేర్ని నాని సతీమణి జయసుధకు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ పోలీసులు హైకోర్టును ఆశ్రయించారు. ఇవాళ విచారణ జరగనుంది.

# 10 లక్షల మందితో రజతోత్సవ సభ: కేసీఆర్



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్: ఏప్రిల్ 27న కనీవినీ ఎరుగని విధంగా రజతోత్సవ మహా సభను నిర్వహిస్తామని కేసీఆర్ అన్నారు. మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య నాయకులతో కేసీఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సభ నిర్వహణకు సంబంధించి వాళ్లతో మాట్లాడారు. 10 లక్షల మంది తరలిరానున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు అవసరమైన సలహాలు, సూచనలు చేశారు కేసీఆర్. ఎండాకాలం కావడంతో రజతోత్సవ సభకు హాజరయ్యే వాళ్లకు చిన్నపాటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు అధినేత. అందుకోసం.. 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 10 లక్షల నీళ్ల బాటిళ్లు అందుబాటులో ఉంచాలని నాయకులతో కేసీఆర్ చెప్పారు. ఈ సమావేశంలో కేటీఆర్తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నేతలు మధుసుదనా చారి, పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


# యూనివర్సిటీ భూములు అమ్మొద్దు డివైఎఫ్ఐ




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మొద్దని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుంజనూర్ ఆంజనేయులు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కోల్పూర్ నర్సింలు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నయీమ్ ఎం సురేష్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజు ఉదయం ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం జరిగింది.వారు విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, సంపదను కార్పొరేట్ ,బడా కంపెనీలకు అప్పజెప్పే విధానాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు యూనివర్సిటీల బలోపేతానికి పని చేయాల్సింది పోయి యూనివర్సిటీలను బలహీనపరిచే విధంగా తమ చర్యలను కొనసాగించడం సిగ్గుచేటని విమర్శించారు. 2వేల ఎకరాలకు పైగా ఉన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు గత ప్రభుత్వాలు అమ్ముకోవడం వలనే నేడు 1500 ఎకరాలకు మాత్రమే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ భూములను రక్షించాలని విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమిస్తే వారిపైన పోలీస్ జులూమ్ ప్రయోగిస్తూ పోలీస్ స్టేషన్లకు లాకెళ్లి నిర్బంధించడం దారుణమని విమర్శించారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ప్రజా సంఘాల నాయకులను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో తరలించడం ప్రజాపాలన అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సరిపోదు అన్నారు. ప్రజాస్వామ్యం ఏడో గ్యారెంటీ అని చెప్పుకుంటున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ప్రజా ఉద్యమాలపై కార్మిక ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి యూనివర్సిటీ భూములను యూనివర్సిటీలకి ఇవ్వాలన్నారు . అలా ఇవ్వకుండా ప్రభుత్వం మొండిగా నిరంకుశంగా ప్రభుత్వ ఆస్తులను బడా కార్పొరేట్ శక్తులకు బడా కంపెనీలకు దారదత్తం చేస్తే గత పాలకులకు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు


# నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు -మున్సిపల్ అధికారులు మౌనం?




**అమీన్పూర్: ఏప్రిల్ 1.నివాస్ న్యూస్ ప్రతినిధి**

నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణాలు మరింత వేగాన్ని పుంజుకున్నాయి. అక్రమ నిర్మాణాలను త్వరగా పూర్తిచేసే పనిలో పడ్డారు నిర్మాణదారులు. ఇదంతా మాకు తెలియదన్నట్టు మున్సిపల్ అధికారులు మౌనం వహిస్తున్నారు, నిబంధనలకు విరుద్ధంగా నిరంతరాయంగా కొనసాగుతున్న నిర్మాణాల విషయంలో స్థానిక మున్సిపాలిటీ అధికారులు తీరు ప్రశ్నార్థకంగా మారింది, ఇప్పటికైనా పై అధికారులు స్పందించాలని స్థానికుల డిమాండ్.

# బిఆర్ఎస్, బిజెపి నేతల హౌస్ అరెస్ట్?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 01**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదం రాజకీయంగా వేడెక్కింది. నిన్నటిదాకా విద్యార్థులు తమ నిరసన తెలిపారు. వారికి మద్ద తుగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలు మంగళవారం యూనివర్సిటీకి వెళ్తామని ప్రకటించారు. ఐతే.. ఉద్రిక్తతల దృష్టిలో ఉంచుకుని పోలీసులు ముందస్తు చర్యలు తీసు కుంటున్నారు. హైదరాబాద్ లో బీజేఎల్పీ నేత మహేశ్వ ర్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంటి ముందు భారీగా పోలీసు లను మోహరించారు. ప్రభుత్వం వేలం వేయాలని నిర్ణయించిన హెచ్ సీయూ భూముల పరిశీలనకు నేతలు వెళ్లాలనుకున్నప్ప టికీ పోలీసులు ఆటంకాలు సృష్టించారు. భూములను ముఖ్యనేతలతో కలిసి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తోపాటు.. ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వరరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రాకేశ్ రెడ్డి నేతృత్వంలో బీజేపీ బృం దం హెచ్సీయూను సంద ర్శించాలని నిర్ణయించారు. పోలీసులు లాఠీచార్జీలో గాయపడిన యూనివర్సిటీ ఏబీవీపీ విద్యార్థులను పరామర్శించాలనుకున్నారు. ప్రభుత్వం చదును చేస్తున్న 400 ఎకరాలను కూడా పరిశీలించాలనుకు న్నారు. ఐతే పోలీసుల హౌజ్ అరెస్ట్ చర్యలను లీడర్లు తప్పుపడుతు న్నారు.

# వల్లభనేని వంశీకి రిమాండ్ పొడిగింపు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్: గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి కోర్టు మరోసారి రిమాండ్ పొడిగించింది. ఆత్కూరు పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో ఏప్రిల్ 15 వరకు రిమాండ్ పొడిగిస్తూ గన్నవరం కోర్టు నేడు ఉత్తర్వులు జారీ చేసింది. ఓ భూ వివాదంలో పోలీసులు వంశీపై కేసు నమోదు చేయడం తెలిసిందే. తన భూమిని దౌర్జన్యంగా స్వాధీనం చేసుకున్నారంటూ శ్రీధర్ రెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో ఈ కేసు నమోదు చేశారు. ఈ కేసులో వంశీని ఇప్పటికే పోలీసులు ఒక రోజు కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించారు.

# రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ లో భాగంగా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్రయమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసి వియవంతంగా ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ,బీకేఆర్ ఫౌండర్ బాలకృష్ణ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రం ఇప్పటి వరకు పెడోడికి ఏమైనా చేశాయి అంటే అది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు అందులో భాగంగా గతంలో రోటీ కపడా ,మఖాన్, గరిభీ హటావో, ఇందిరమ్మ ఇళ్లు లాంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరిగిందన్నారు అలాగే పంగ రోజుల్లో మాత్రం సన్న బియ్యం తినే పేదోడు ఇకమీదట ప్రతి రోజు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో ఎంతో ఖర్చుతో కూడుకున్న, సన్న బియ్యం పంపిణీ కార్రయమాన్ని అమలు చేసిన తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారు, పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కు మక్తల్ నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, అధికారులు,రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన 87వ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు



గాజువాక,నివాస్ న్యూస్, ఏప్రిల్ 1

జీవీఎంసీ 87 వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో మాజీ పెందుర్తి శాసనసభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి కి సాల్వతో సత్కరించి మరియు పూల బొకేతో దంపతులిద్దరిని సత్కరించి గురుమూర్తి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మాట్లాడుతూ గురుమూర్తి రెడ్డి భవిష్యత్తులో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మరిన్ని పదవులు అధిరోహించాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, సాగి సీతారామరాజు, ముద్దపు మురళీమోహన్, బొండా గోవిందరాజులు, వడ్లపూడి ఈశ్వరరావు, కే పారుపల్లి, ప్రగడ శంకర్రావు, మల్ల సూరిబాబు, మార్పు గోవిందా, ప్రగడ రాము, హరీష్, సూరప్పారావు, సన్యాసిరావు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు


# 75 వ వార్డులో పింఛన్ల పంపిణీని పరిశీలించిన కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి వెంకటరమణారెడ్డి



గాజువాక, నివాస్ న్యూస్ ఏప్రిల్ 1 ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సంకల్పంతో ప్రతి నెల క్రమం తప్పకుండా ఒకటవ తేదీన ఉదయాన్నే సచివాలయం సిబ్బంది చేతుల మీదుగా వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ప్రభుత్వం ఇస్తున్న పింఛన్లను వార్డులోని అన్ని సచివాలయాల పరిధిలో ఉదయం నుండే పంపిణీ ప్రారంభించి పూర్తి చేసారు.వార్డులో పెన్షన్ల పంపిణీని పరిశీలించిన 75వ వార్డు కార్పొరేటర్ మరియు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ శ్రీమతి పులి లక్ష్మీబాయి వెంకట రమణా రెడ్డి నీలాపు వీధి సచివాలయం పరిధిలోని ముసలినాయుడు పాలెం గ్రామములో ఆమె చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్లు అందించారు ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి,ములకలపల్లి పెంటయ్య, మొల్లి అప్పారావు, టేకేటీ పెంటయ్య,మొల్లి రమణ,ఊరుకుటీ అప్పారావు, సన్నీబాబు,,నీలాపు సోమ రెడ్డి,పులి శ్రీరామరెడ్డి, ఊరుకుటీ అప్పల రాజు,నీలాపు అప్పల రెడ్డి, దోమ్మేటి నాయుడు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం మత్తులో మహిళ ఎస్ ఐని డీ కొట్టిన కారు

**సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ఏప్రిల్ 01**




సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో ఎస్సై నాగలక్ష్మి డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తుండగా మద్యం మత్తులో ఉన్న వ్యక్తి ఎస్సై ని కార్ తో ఢీ కొట్టి పరారైన ఘటన సోమవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జిన్నారంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఎస్ఐ నాగలక్ష్మి ఆధ్వర్యం లో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్య క్రమాన్ని నిర్వహించారు. మంగంపేట నుంచి జిన్నారం వైపు వాహనాలపై వస్తున్న వ్యక్తులకు పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహిం చారు. దీన్ని గమనించిన ఓ వ్యక్తి మద్యం మత్తులో ఉం డగా కారును ఆపేందుకు పోలీసులు యత్నించారు. మద్యం సేవించిన ఆ వ్యక్తి కారును అతివేగంగా పోలీ సుల వైపు నడుపుకుంటూ వెళ్ళాడు. వాహనాన్ని ఆపే క్రమంలో ఎస్.ఐ నాగలక్ష్మి కి స్వల్ప గాయాలయ్యాయి. వాహనాన్ని పోలీసులు వెంబడించారు. లక్ష్మీపతి గూడెం సమీపం లో మద్యం సేవించిన వ్యక్తులు వాహనాన్ని వదిలి పరారయ్యారు. స్వల్పంగా గాయపడ్డ ఎస్.ఐ నాగలక్ష్మి ఆస్పత్రికి తరలించారు. ఈ విషయమై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మద్యం సేవించిన వ్యక్తుల వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఉపాధి కూలీ వేతనాలు పెంపు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 01**



దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఉపాధి హామీ పథకం కూలీల వేతనాలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో రూ.300 నుంచి రూ.307కి పెంచింది.2024-25 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇప్పుడు రూ.7 పెరిగింది. ఈరోజు నుంచి పెంచిన వేతనం అమల్లోకి రానుంది.మరోవైపు ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో పల్లె పండగలో భాగంగా ఉగాది రోజున రూ.557 కోట్లతో 1,202.66 కిలోమీటర్ల మేర 402 రహదారుల పనులు చేపట్టాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ నిర్ణయించింది. గ్రామాలు, మండలాలను కలిపే రోడ్లను నిర్మించనున్నారు. ఈ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు కనీసం వందరోజుల పని కల్పిస్తూ వారి జీవనోపాధిని మేరుగు పరచడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుంది, దీంతోపాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆర్థిక భద్రత ఉపాధి దొరుకుతుం డడంతో పల్లెల నుంచి పట్టణాలకు వలస వెళ్లి వారి సంఖ్య గణనీయంగా తగ్గే ఛాన్స్ ఉంది.

# హైదరాబాద్ లో విదేశీ యువతిపై అత్యాచారం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 01**

హైదరాబాద్ నగరంలోని పహాడీషరీఫ్ పీఎస్ పరిధి లో సోమవారం రాత్రి ఈ దారుణం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జర్మనీకి చెందిన ఓ యువతి నగరాన్ని సందర్శించేందుకు ఇటీవల హైదరాబాద్ వచ్చింది. మీర్‌పేట మందమల్లమ్మ సెంటర్ వద్ద గతరాత్రి ఒంటిరిగా రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుంది. ఆమెను చూసిన కొందరు కామాంధులు.. తాము లిఫ్ట్ ఇస్తామని యవతిని నమ్మించారు. వారి మాటలు నమ్మిన బాధితురాలు కారులో ఎక్కింది. అనంతరం ఆమెను పహడీ షరీఫ్ శివారు ప్రాంతానికి తీసుకెళ్లారు. కారులోనే యువకులు ఒక్కొక్కరు వంతులవారీగా బాధితు రాలిపై అత్యాచారానికి పాల్పడ్డారు. మ్నెత్తం ముగ్గురు యువకులు ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. ల అనంతరం ఘటన జరిగిన నిర్మానుష్య ప్రాంతంలోనే ఆమెను వదిలేసి పరార య్యారు. ఘటన జరిగిన కాసేపటికి తేరుకున్న యువతి.. నేరు పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. జరిగిన విషయాన్ని చెప్పి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. రెండు బృందాలుగా విడిపోయి నిందితుల కోసం గాలిస్తు న్నారు. ఆ ఏరియాలో సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నా రు. అయితే ఈ ఘటనకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# మద్యం మత్తులో మహిళ ఎస్ ఐని డీ కొట్టిన కారు






**సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ఏప్రిల్ 01**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో ఎస్సై నాగలక్ష్మి డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తుండగా మద్యం మత్తులో ఉన్న వ్యక్తి ఎస్సై ని కార్ తో ఢీ కొట్టి పరారైన ఘటన సోమవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జిన్నారంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఎస్ఐ నాగలక్ష్మి ఆధ్వర్యం లో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్య క్రమాన్ని నిర్వహించారు. మంగంపేట నుంచి జిన్నారం వైపు వాహనాలపై వస్తున్న వ్యక్తులకు పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహిం చారు. దీన్ని గమనించిన ఓ వ్యక్తి మద్యం మత్తులో ఉం డగా కారును ఆపేందుకు పోలీసులు యత్నించారు. మద్యం సేవించిన ఆ వ్యక్తి కారును అతివేగంగా పోలీ సుల వైపు నడుపుకుంటూ వెళ్ళాడు. వాహనాన్ని ఆపే క్రమంలో ఎస్.ఐ నాగలక్ష్మి కి స్వల్ప గాయాలయ్యాయి. వాహనాన్ని పోలీసులు వెంబడించారు. లక్ష్మీపతి గూడెం సమీపం లో మద్యం సేవించిన వ్యక్తులు వాహనాన్ని వదిలి పరారయ్యారు. స్వల్పంగా గాయపడ్డ ఎస్.ఐ నాగలక్ష్మి ఆస్పత్రికి తరలించారు. ఈ విషయమై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మద్యం సేవించిన వ్యక్తుల వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# పరిమితి మించి వద్దు.. ప్రాథమిక చికిత్సే ముద్దు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అశ్వారావుపేట : అత్యాశకు లోనై ఏదో తెలియని వైద్యం చేసి రోగి ప్రాణానికి హాని కలిగించి ఇరుకున పడే కన్నా నేర్చుకున్న మేర ప్రాధమిక చికిత్స అందించి నయం కాని యెడల రోగికి నచ్చిన ఆసుపత్రికి పంపడం ముద్దు అని ఆర్ఎంపీ, పీఎంపీ, పీసీపీ సంఘం జిల్లా అధ్యక్షులు సత్యవరపు జగదీష్ సూచించారు. ఈ సంఘం నెలవారీ సమావేశం మంగళవారం అశ్వారావుపేట-బూర్గంపాడు రహదారిలో అశ్వారావుపేట శివారులో గల వ్యవసాయ క్షేత్రంలో సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులు సంక్షేమం,సంఘం అభివృద్ధి పై పలు ఆలోచనలు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తెల్లమేకలక్రిష్ణ,మండలనాయకులు మడిపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# దాహం వేస్తుంది అంటే నోట్లో మూత్రం పోసి గ్యాంగ్ రేప్ చేసిన దుర్మార్గులు




**నాగర్ కర్నూల్ జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 1**

నాగర్ కర్నూల్ జిల్లాలో దైవ దర్శనానికి వచ్చిన యువతి గ్యాంగ్ రేప్ ఘటనలో విస్తుపోయే నిజాలు తెలంగాణలో అదుపులో లేని లా అండ్ ఆర్డర్.. హెూమ్ శాఖను తన వద్దే ఉంచుకున్న రేవంత్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లాలో ఊర్కొండపేట ఆంజనేయస్వామి ఆలయంలో మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చి రాత్రి 10 గంటల సమయంలో ఆలయ సమీపంలో బహిర్భూమికి వెళ్ళగా అక్కడే మద్యం తాగుతున్న స్థానిక ఆటో డ్రైవర్లు, స్థానికులు 7 మంది కలిసి దుస్తులు విప్పి, విచక్షణారహితంగా కొడుతూ గ్యాంగ్ రేప్‌కు పాల్పడ్డారు మద్యం సేవిస్తూ ఉదయం 4 గంటల వరకూ ఒకరి తరువాత మరొకరు ఈ ఘాతుకానికి పాల్పడగా దాహం వేస్తుందని అడిగిన ఆ మహిళ నోట్లో మూత్రం పోసి మరీ లైంగిక దాడికి పాల్పడి ఆమె ఒంటిపై ఉన్న బంగారు నగలు, పుస్తెలు, కమ్మలు దోచుకొని వెళ్లారు.

# కమర్షియల్ సిలిండర్ ధర తగ్గింపు



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 1**

19 కేజీల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరను ఆయిల్ కంపెనీలు 41 రూపాయలు తగ్గించాయి. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో సిలిండర్ రేట్ రూ.1,762కు చేరింది. ప్రతినెలా ఒకటో తేదీన ఆయిల్ కంపెనీలు ధరలను సవరిస్తాయి. అందులో భాగంగానే రేట్స్ తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. డొమెస్టిక్ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదు

# రైతులను ఏప్రిల్ ఫూల్ చేసిన రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 1**

మార్చి 31 వరకు అందరు రైతులకు రైతు భరోసా వేస్తానని పదే పదే చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏప్రిల్ 1 వరకు అందరు రైతులు రైతు భరోసా అందుకొని ఆనందంగా ఉంటారని చెప్పి ఏప్రిల్ ఫూల్ చేసిన రేవంత్ రెడ్డి కనీసం 4 ఎకరాల వరకు కూడా రైతు భరోసా వేయలేకపోయిన రేవంత్ సర్కార్ 4 ఎకరాల వరకు కూడా సగం సగం భూమికే వేశారని, చాలామందికి ఇంకా డబ్బులు పడలేదని రైతుల ఆగ్రహం మొదటి సారి రైతు భరోసా చేయాడానికి నానా తంటాలు పడుతున్న రేవంత్ రెడ్డి.. రాబోయే రోజుల్లో రైతు భరోసాకి రాం రాం అంటాడని రైతుల ఆవేదన


# అక్రమ ఇసుక వాహనం, జేసీబీ పట్టివేత..



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

బెజ్జంకి : మండల పరిధిలోని గుగ్గీల్ల గ్రామ శివారులో జేసీబీ యంత్రం సహాయంతో అక్రమ ఇసుకను తరలించేందుకు సిద్దమైన వాహనాన్ని మంగళవారం టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నట్టు ఏఎస్ఐ శంకర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.పట్టుబడిన వాహనం,జేసీబీ యంత్రాన్ని పోలీస్ స్టేషనుకు తరలించి కేసు నమోదు చేసినట్టు ఏఎస్ఐ పేర్కొన్నారు.

# పిఎఫ్ డబ్బులను 5లక్షల వరకు విత్‌డ్రా చేయొచ్చు!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 01**

ఉద్యోగులకు గుడ్ న్యూస్.. కేంద్ర ప్రభుత్వం ప్రావిడెంట్ ఫండ్ (పిఎఫ్) విత్‌డ్రా ఆటో మేటిక్ సెటిల్మెంట్ లిమిట్ రూ. 1 లక్ష నుంచి రూ.5 లక్షలకు పెంచాలని నిర్ణయించింది. ఉ ద్యోగులు తమ పీఎఫ్ డబ్బులను ఆలస్యం లేకుండా సులభంగా పొందవచ్చు. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) తన 7.5 కోట్ల మంది సభ్యులకు ఆటోమేటిక్ క్లెయిమ్ సెటి ల్మెంట్ల ఏ ఎస్ సీ పరిమితిని పెంచాలని నిర్ణయించింది. గత వారమే శ్రీనగర్‌లో జరిగిన ?ఈపీఎఫ్ఓఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో కార్మిక, ఉపాధి కార్యదర్శి సుమితా దావ్రా ఈ ప్రతిపా దనను ఆమోదించారు. ఈ ప్రతిపాదన ఇప్పుడు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సి బి టి) నుంచి తుది ఆమోదం పొందాల్సి ఉంది. ఇప్పుడు పి ఎఫ్ అడ్వాన్స్ క్లెయిమ్ (ఏ ఎస్ ఏ సి) పరిమితి రూ. 5 లక్షల వరకు ఉంటుంది. అంటే.. పీఎఫ్ క్లెయిమ్ సెటిల్మెంట్ ఇప్పు డు 3 నుంచి 4 రోజుల్లో జరుగుతుంది. గతంలో 10 రోజులు లేదా అంతకంటే ఎక్కువ సమయం పట్టేది. ఇప్పుడు, వివాహం, విద్య, ఇల్లు కొనడానికి కూడా ఆటో-క్లెయిమ్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. అయితే, గతంలో ఆటో- క్లెయిమ్ అనారోగ్యం, ఆస్ప త్రి ఖర్చులకు మాత్రమే అందుబాటులో ఉ ండేది.

ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు ప్రయోజనాలివే

ఈపీఎఫ్ఓ ప్రకారం.. 95 శాతం క్లెయిమ్‌లు ఇప్పుడు ఆటో-ప్రాసెస్ అవుతాయి. కోట్లాది మంది ఉద్యోగులకు వెంటనే పీఎఫ్ డబ్బు చేతికి అందుతుంది. పేపర్ వర్క్ ఉండదు. గతంలో 27 దశల్లో ఉండేవి. కానీ, ఇప్పుడు 18 మాత్రమే ఉన్నాయి. త్వరలో 6 దశలు మాత్రమే మిగిలి ఉంటాయి. అతి త్వరలో పి ఎఫ్ డబ్బు లను యూపీఐ, ఏ టి ద్వారా విత్‌డ్రా చేసుకోవచ్చు. ఈపీఎఫ్ఓ ప్రకారం.. ఈ సదుపాయాన్ని మే-జూన్ నాటికి అమలు చేయవ చ్చు.ఈ బెనిఫిట్ ఎప్పుడు లభిస్తుందంటే? ఎంప్లా యీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సి బి టి) నుంచి ఆమోదం పొందిన వెంటనే ఈ సౌకర్యం అందుబాటు లోకి రానుంది. ఆ తర్వాత ఉద్యోగులు తమ పీఎఫ్‌ను సులభంగా విత్‌డ్రా చేసుకోవచ్చు. గత వారమే కార్మిక, ఉపాధి కార్యదర్శి సుమితా దావ్రా మాట్లాడుతూ.. మంత్రిత్వ శాఖ ఎన్ పి సి ఐ సిఫార్సును ఆమోదించిందన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, కాంగ్రెస్ మత్స్య సొసైటీ రాష్ట్ర కార్యదర్శి చింతకింది రాజు

ఏటూరు నాగారం నివాస్ న్యూస్ ఏప్రిల్ 1 ఏటూరునాగారం మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన తుమ్మ గంగయ్య నిరుపేద కుటుంబం ఉ ండడానికి కూడా ఇల్లు లేదు అతని కుటుంబాన్ని పరామర్శించి ఆయన దహనసంస్కరాలు కార్యక్రమము దగ్గర ఉండి చేపించి,ఆర్థిక సహాయం అందించి, మళ్లీ అతని పెద్దకర్మకు కూడా ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు ఈ రోజు అతని కుటుంబాన్ని పరమర్శించి వారి కుటుంబానికి మేము అండగా ఉంటామని ధైర్యం చెప్పి పెద్దకర్మకు 50 కేజీల బియ్యం,20 కేజీ ల చికెన్, వంట




సామాగ్రి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో నకిరబోయిన రమేష్, గాడిచర్ల సత్యం, గాడిచర్ల సాంబయ్య, చింతకింది రాంబాబు, అంతటి సంజీవ, సలేంద్ర చెంద్రయ్య, చిటమట రమేష్, గాడిచర్ల నారాయణ, తుమ్మ రమేష్, చింతకింది రమేష్,ఎద్దు జగదీష్,ఎద్దు కోటేశ్, ఎద్దు శేఖర్,పల్లెబోయిన రంజిత్, పల్లెబోయిన రాకేష్,తుమ్మ మహేష్, సౌతకారీ తరుణ్, సౌతకారీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చాలా గొప్ప విషయం..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

తొగుట : రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ చాలా గొప్ప విషయం అని మాజీ ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్కం స్వామి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మండలం లోని లింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు తెలంగాణ ప్రజా పాలన ప్రభు త్వం సన్న బియ్యం పంపిణీ



గొప్ప విషయం అన్నా రు. సీఎం రేవంత్ రెడ్డి నేడు అక్రమార్కుల దోపిడికి కళ్లెం వేసి సన్న బియ్యం పంపిణీ చేసి పేదోని కడు పు నింపుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ కార్డు లబ్దిదారులు, గ్రామస్థు లు ఉన్నారు.

# వరి ధాన్యం దళారులకు అమ్ముకోవద్దు: మంత్రి పొన్నం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హుస్నాబాద్ రూరల్ : రైతులు పచ్చి వడ్ల పేరుతో పోలాల వద్ద వరి ధాన్యాన్ని దళారులకు అమ్ముకోవద్దని, వడ్లను కొనుగోలు కేంద్రనికి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సేర్ఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.వరి ధాన్యం తేమ శాతం ను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్ హమాలీ లతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు భవిష్యత్తులో ఇంకా అనేక ప్రయోజనాలు వచ్చేల ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుం దన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసుకున్నామని తెలిపారు. వడ్ల తూకంలో ఎక్కడైన అదనంగా అధనం తూకం వేస్తే చర్యలు ఉంటాయన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామని అన్నారు.



అగ్రికల్చరల్ పనిముట్లను మండల సమైక్యాల ద్వారా రైతులకు అందేలా చేస్తున్నామన్నారు. అనేక కార్యక్రమాల్లో మన మహిళలు ముందు ఉంటున్నారన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు, సమైక్య సంఘాల ద్వారా 600 ఆర్టిసి బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ తీసుకుంటుందన్నారు. మహిళా సంఘాలలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడానికి పావలా వడ్డీని ప్రభుత్వమే జమ చేస్తూ మహిళలను భాగస్వామిలని చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే గ్రామాల్లో జరుగుతుందని అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు వస్తాయన్నారు .గౌరవెల్లి ప్రాజెక్టు కాలువలు త్వరగా పూర్తిచేసి పంటలకు నీళ్లు అందిస్తామని రైతులకు ఇబ్బంది అయిన అందరూ సహకరించాలని కోరారు. త్వరలోనే నీళ్లు తీసుకువచ్చే బాధ్యత మాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి ,అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ ,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ బంక చందు ఇతర నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 3 తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు మూల్యాంకనం



అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఈనెల 3 నుండి 9 తేదీ వరకు ఎస్ ఎస్ సి - 20 25 పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,సూర్య నగర్ అమలాపురం నందు నిర్వ హించబడునని జిల్లా విద్యా శాఖ అధికారి షేక్ సలీం భాష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మూల్యాంకనం నిమిత్తం వివిధ పాఠశాలల నుంచి చీఫ్ ఎగ్జామినర్స్, అసిస్టెంట్ ఎగ్జామినర్స్, ప్రత్యేక సహాయకులుగా నియమింపబడిన ఉపా ధ్యాయులను సంబంధిత ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు వారిని పాఠశాల విధులనుండి రిలీవ్ చేసి ఈనెల 2 వ తేదీ ఉదయం 9.00 గంటల నుండి 12.00 గంటల్లోపు స్పాట్ వాల్యు యేషన్ క్యాంపు నందు క్యాంపు అధికారికి రిపోర్ట్ చేసేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని డీ ఈ ఓ ఆదేశించారు .ఎవరై నా ప్రధానోపాధ్యాయు లు గాని మండల విద్యా విద్యాశాఖ అధికారులు గానీ స్పాట్ వ్యాల్యూషన్ డ్యూటీ పడ్డ ఉపాధ్యా యులను రిలీవ్ చేయక పోయినా లేదా రిలీవ్ కాబడిన ఉపాధ్యాయు లు స్పాట్ వాల్యుయేషన్ క్యాంపు నందు సరైన సమయానికి రిపోర్ట్ చేయకపోయిన పక్షంలో వారిపైన చట్టం 25 సీసీఏ నిబంధనల మేరకు క్రమశిక్షణ చర్యలు తీసు కొనబడునని ఆయన స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యేను సత్కరించిన బుడగ జంగాల నాయకులు



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేరస్తామని ప్రకటన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని కావలి బేడ బుడగ బుజంగాల నాయకుడు శివలింగం ఏడుకొండలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ని బుడగ జంగాల నాయకులు కలిసి శాలువాతో సత్కరించారు. బుడగ జంగాలకు అండగా నిలుస్తున్నందుకు కూటమి ప్రభుత్వాన్ని వారు అభినందించారు. స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద బాణాసంచా పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# వింజమూరు లోని డయాలసిస్ సెంటర్ ను పరిశీలించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

## వైద్య అధికారులకు దిశా నిర్దేశం, అవసరమైన సదుపాయాలను గుర్తించి నివేదిక అందించాలని ఆదేశం..!



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి వింజమూరు లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన దయాలసిస్ సెంటర్ ను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మంగళవారం పరిశీలించారు. ఈనెల 4 గానీ ఐదో తేదీ గాని దయాలసిస్ సెంటర్ ను ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. దానికి సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. నూతనంగా జనరేటర్ ను కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిడిఓ డాక్టర్ కార్తీక్ తో మాట్లాడుతూ మంత్రి వస్తున్న సందర్భంగా ఏర్పాట్లను చక్కగా చేయాలన్నారు. కొరతగా ఉన్న డాక్టర్లు సిబ్బందిని నియమించుకునేందుకు నివేదిక తయారు చేయాలన్నారు. అదేవిధంగా అవసరమైన సదుపాయాలను కూడా మంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని తెలియజేశారు. జిల్లా ఆరోగ్య శాఖ అధికారి తో సమన్వయం చేసుకుంటూ ఎక్కడ ఎలాంటి లోటు పాట్లు లేకుండా ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు స్థానిక నాయకులు సిబ్బంది తదితరులు ఉన్నారు

# గూడు చెదిరి నీడ కరువై రోడ్డున పడ్డ కుటుంబాలు



మచిలీపట్నం నివాస్ న్యూస్ ప్రతినిధి మురుగు కాలువ గట్టున నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తున్న నిరుపేద చేతి వృత్తి కుటుంబాలు నేడు రోడ్డున పడే దుస్థితి నెలకొంది. మచిలీపట్నం కాలేఖాన్ పేట మురుగు కాల్వ పక్కన ఉన్న ఇల్లు తొలగించడానికి మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మంగళవారం పూనుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గృహ యజమానులు ఏళ్ల తరబడి తాతలు తండ్రుల నాటి నుంచి ఇక్కడే ఇల్లు కట్టుకునీ నివసిస్తున్నామని ఆక్రమణల పేరుతో తొలగించడం అన్యాయమని ప్రభుత్వ చర్యలను ప్రతిఘటించారు. కోర్టు స్టే ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఆక్రమణ తొలగించాల్సిందేనని ప్రభుత్వ అధికారులు ఇళ్ల కూల్చివేతలకు సన్నద్ధమయ్యారు కాలువ గట్టు వెంబడి 10 కుటుంబాలు నివసిస్తుండగా వారిలో ఓ మూడు కుటుంబాలు కోర్టుకెళ్లి యధాస్తత స్థితిని కొనసాగించాల్సిందిగా స్టే తెచ్చుకున్నాయి. ఆ ఉత్తర్వులను పరిగణన లోకి తీసుకొని ప్రభుత్వ యంత్రాంగం పోలీస్ సిబ్బంది భద్రతతో తొలగింపు కార్యక్రమాలు చేపట్టడంతో అక్కడ పెద్ద ఎత్తున ప్రజలు ఆందోళనకు సిద్ధమయ్యారు. ఇల్లు కూల్చేక్రమంలో టిడ్కో ఇల్లు ఇప్పించాల్సిందిగా డిమాండ్ చేశారు. ఆర్థిక బలం అంగ బలం లేని కుటుంబాలు 24 గంట గంటల్లోగా మీసామాన్లు తీసుకుని ఖాళీ చేయకపోతే ఇల్లు కూల్చి వేస్తామని మున్సిపల్ అధికారులు ఆర్డర్లు జారీ చేస్తే రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర దగ్గరకి వెళ్లి మా ఇల్లు వేరేచోట కట్టుకోవడానికి ఉపయోగపడే విధంగా పై కప్పు దర్వాజాలు ఇటుకలు జాగ్రత్తగా తీసుకుంటామని జెసిబిలతో కూల్చొద్దని మొరపెట్టుకుంటే మంత్రి దయతలచి వారం రోజులు గడువు ఇచ్చారని నిరుపేదలు దీనంగా చెబుతున్నారు. ఈలోగా ఎక్కడో ఓ చోట ఇల్లు అద్దెకు తీసుకుని సామాను దాంట్లో పడేసుకుని మరోచోట కట్టుకోవడానికి ఉపయోగపడే విధంగా ఒక్కో ఇటుక నిదానంగా ఓడ కొట్టుకుంటున్నామని దాలిపర్తి శ్రీనివాసరావు మాణిక్యం దంపతులు తమ గోడు వెల్లబోసుకున్నారు. తమ ఇద్దరి ఇద్దరి కొడుకులతో మొత్తం కుటుంబ సభ్యులంతా తలదాచుకున్న గూడు నేడు కళ్ళ ముందు మా చేతులతోనే కూల్చుకోవాల్సిన దుస్థితి రావడం చాలా బాధగా ఉందన్నారు వీళ్లంతా రోజువారి బార్బర్ షాపుల్లో పనిచేస్తూ రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలు. జగనన్న కాలనీలలో స్థలం వచ్చినా ఇల్లు కట్టుకోవడానికి దారీ డొంకా లేక వానొస్తే చెరువుల మాదిరి మునిగిపోయి దుర్భర పరిస్థితుల్లో చిన్న పిల్లలతో సహా కట్టుబట్టలతో రోడ్డున పడ్డామన్నారు. పి ఫోర్ విధానం పేదల ఆర్థిక భద్రత పెద్దపెద్ద మాటలు చెప్పే ప్రభుత్వాలు ఉన్న నీడను ఉన్నపళంగా కూల్చేసేంత కఠిన ప్రభుత్వాలు ఆ పథకాల్లో భాగంగా తమకు నీడ కల్పించినాక ఈ ఇల్లు కూల్చుకోవచ్చు కదా అని ప్రశ్నిస్తున్నారు. ఈ మాత్రం ఇల్లు కట్టుకోవడానికి కూలీలకు గాని సామాగ్రి కి గాని లక్షల్లో ఖర్చు పెట్టామని లబోదిబోమంటున్నారు. చోడవరపు శివ బాలసుబ్రమణ్యం వీరభవాన్ని దంపతులు తమ ఏడేళ్ల బాబు ఐదేళ్ల పాపకు చెట్టు కింద ఆశ్రయం ఇచ్చి ఇల్లు కూల్చిన సామాగ్రిని వేరే చోటకు తరలించుకుంటూ తమ బాధలు పగవాడికి కూడా రావద్దని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం వీరికి పునరావసం కల్పించిన తర్వాత ఆక్రమణల పేరుతో ఇళ్లను తొలగిస్తే బాగుండేదని స్థానికుల నుంచి విజ్ఞాపనలు వెల్లువెత్తున్నాయి.

# ఎట్టకేలకు ప్రధాన ఆర్ అండ్ బి రోడ్లకు మహార్దశ



ఆలమూరు:నివాస్ న్యూస్ ప్రతినిధిమండలంలోని నర్సిపూడి నుండి సంధిపూడి వరకు గల ఆర్ అండ్ బి రోడ్డుకు, జొన్నాడ నుండి మండపేట ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డుకు మహర్దశ పట్టనుంది. ఈ మేరకు అద్వానంగా ఉన్న ఈ రెండు రోడ్లను పునః నిర్మించాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రభుత్వానికి నివేదించడంతో 7.75 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. దీంతో కడియం-వెదురుమూడి రోడ్లులో గల 10 వ నెంబరు కిలోమీటరు రాయి(నర్సిపూడి) నుంచి 23.880 కిలోమీటరు రాయి(సంధిపూడి) వరకూ అంటే 13.88 కిలోమీటర్ల మేర రెండు పొరలతో బిటి రోడ్డు రూ. 5 కోట్ల తోనూ, జొన్నాడ సెంటర్ నుండి మండపేట వరకు 13.72 కిలోమీటర్ల మేర ఇప్పటికే మరమ్మత్తులు పూర్తి చేసినందున సింగిల్ పొర బీటీ రోడ్డు నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఆర్ అండ్ బి డిఈ సూర్యనారాయణ, ఏఈ వెంకటరమణ తెలిపారు. అయితే మండలంలోని చింతలూరు జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు తో విచ్చేసి త్వరలోనే ఈ రెండు రోడ్ల నిర్మాణానికి టెండర్లు పూర్తి చేసి పనులు మొదలు పెడతారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్థానిక విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయా రోడ్లను పరిశీలించారు. ఈ రెండు రోడ్లు నిర్మాణం జరిగితే మండల పరిధి గ్రామస్తులతో పాటు ఇతర జిల్లాల ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని వారు వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా అవసరాలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వైట్ల శేషబాబు, సలాది నాగేశ్వరరావు, సూరపురెడ్డి సత్య, నీటి సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, గంగరాజు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఒకే రోజున 90 శాతం పూర్తి : ఎంపీడీవో అల్లా బకాష్

చిప్పగిరి :నివాస్ న్యూస్ ప్రతినిధి మండలంలోని 16 గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ఒకే రోజున 90 శాతం పూర్తయిందని ఎంపీడీవో అల్లా బకాష్ తెలిపారు. మంగళవారం మండల కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వర్లు బాగా పనిచేసినందున ఒకే రోజున పింఛన్ల పంపిణీ కార్యక్రమంను 90 శాతం పూర్తి చేశామన్నారు. అందుబాటులో లేని వారు మాత్రమే మిగిలి ఉన్నారని, వారికి కూడా రెండవ తేదీన అందజేస్తామన్నారు. ప్రభుత్వం త్వరలో అర్హత ఉన్న పింఛనుదారుల నుంచి దరఖాస్తులు తీసుకోవడానికి అవకాశం కల్పిస్తుంది అన్నారు. ప్రభుత్వం ఎప్పుడు ఆదేశాలు ఇచ్చిన పూర్తి సమాచారమును పత్రికాముఖంగా తెలియజేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్య ఏర్పడకుండా ఎప్పటికప్పుడు మా పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షిస్తున్నారన్నారు. పరిపాలన అధికారి శ్రీనివాసులు, ఈవో పి ఆర్ డి బాలన్న, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# అక్కిదాసు కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా రత్న అవార్డు ప్రధాన..



నివాస్ న్యూస్ ప్రతినిధి పొన్నూరు : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణానికి చెందిన మాల మహానాడు నాయకుడు అక్కిదాస్ జోసెఫ్ కు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉగాది పండుగ సందర్భంగా ప్రకాశం జిల్లా తూర్పునాయుడుపాలెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవారత్న అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ అక్కి దాసు జోసెఫ్ పొన్నూరు పట్టణంలో అనేక దళిత ఉద్యమాలు చేయటంతో పాటు అప్పటి పొన్నూరు డిపో తరలింపుకు వ్యతిరేకంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ నుండి డిపో వరకు మోకాళ్లపై నడిచి డిపో నిలుపుదల చేసిన ఘనత అక్కి దాసు జోసెఫ్ దని కొనియాడారు. దళిత నాయకులతో సత్సబంధాలు కలిగి ఎక్కడ దళిత బహుజనులకు అన్యాయం జరిగిన ఉద్యమాలలో పాల్గొనేందుకు ముందు ఉండి దళిత ,అంబేద్కర్ యువకులను తన వెంట తీసుకువెళ్లి ఆందోళన చేపట్టి కార్యదీక్షను సాధించే వ్యక్తి అక్కిదాసు జోసఫ్ అని కొనియాడారు. దళిత బహుజన ఉద్యమాలు మరింత ఉత్సాహంతో పనిచేస్తూ యువకులను ముందుండి నడిపించేందుకు మరింత ఉత్సాహంతో మున్ముందు పనిచేయాలనీ వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవారత్న అవార్డు పొందిన అకిదాసు జోసఫ్ ను సభలో ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా పొన్నూరు పట్టణంలో ప్రముఖ దళిత బహుజన రాజకీయ నాయకులు అక్కిదాస్ జోసఫ్ కు అభినందనలు తెలిపారు.

# చోరీ కేసును చేదించిన అమరావతి పోలీసులు



అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి గౌరవనీయులైన పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సి ఆర్ నో.50/25 యూఎస్ 303 ఏ బి ఎన్ ఎస్ దొంగతనం కేసులో గల ముద్దాయిని ఈరోజు అనగా 01.04.2025న ఉదయం 10 గంటల సమయంలో అమరావతి బస్టాండ్ మీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న గార్లపాటి నాగేంద్ర కుమార్ అనే వ్యక్తిని పై కేసులో ముద్దాయిగా నిర్ధారించుకొని అరెస్ట్ చేయడం జరిగింది.ఈ కేసుకు సంబంధించిన వివరాలు క్రింది విధంగా ఉన్నాయి 13.03 2025న లింగాపురం గ్రామంలో మధ్యాహ్నం 1:00 సమయంలో గుర్తు తెలియని వ్యక్తి షేక్ మీరాబీ అనే వారి ఇంట్లోకి తలుపులు తీసుకుని వెళ్లి బీరువా తెరిచి బీరువాలోని బంగారు గాజులు, ఉంగరము, చంపచోరాలు వంటి బంగారు నగలు దాదాపు 55 గ్రాములు మరియు 40 వేల నగదు దొంగలించుకొని తీసుకొని వెళ్లడం జరిగింది. ఈ కేసుకు సంబంధించి అదే గ్రామానికి చెందిన నాగేంద్ర కుమార్ అనే వ్యక్తిని అనుమానితుడిగా భావించి ఆదేశాల మేరకు ప్రత్యేక టీములతో గాలించి ఈరోజు అనగా 01.04.2025 న అమరావతి బస్టాండ్ సమీపంలో అరెస్టు చేసి అతని దగ్గర ఉన్న 55 గ్రాముల బంగారం రికవరీ చేయడం జరిగిందీ మరియు 40 వేల నగదు అతని సొంత ఖర్చుల నిమిత్తం ఖర్చు చేయడం జరిగింది అని చెప్పండి జరిగింది. అతనిని అరెస్ట్ చేసి రిమాండ్కి పంపడం జరిగింది అని అమరావతి సిఐ తెలపడం జరిగింది

# పేదల జీవితాలలో వెలుగులు నింపటమే లక్ష్యం

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు







పలనాడు జ్యోతి, నివాస్ న్యూస్ ప్రతినిధి పేదల జీవితాలలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మంగళవారం, చినగంజాం మండలం కొత్త గొల్లపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన పేదల సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మరియు సెర్ప్ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించే వివిధ పథకాల ద్వారా రుణాలు పొందిన లబ్ధిదారుల యొక్క జీవన స్థితి గతుల పై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్థోపెడికల్ వికలాంగత్వం గల కోణంకి గ్రామం కు చెందిన తాళ్లూరి జకరయ్య మరియు నాగులపాలెం, ఉప్పుటూరు గ్రామం, పర్చూరు మండలం కు చెందిన మోహన్ రావు లకు చిలకలూరిపేటకు చెందిన అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ అందజేసిన స్కూటీలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందజేశారు. ఒక్కొక్క స్కూటీకి ఒక లక్ష యాభై వేలు రూపాయలు చొప్పున మొత్తం 3 లక్షలు ఖర్చయిందని తెలిపారు. లబ్ధిదారుల స్థితిగతుల గురించి అయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, , బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సెలగల రాజేష్ బాబు, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లాలో రోడ్డు ప్రమాదం.. తెనాలి వాసులు నలుగురు మృతి





తెనాలి.నివాస్ న్యూస్ ప్రతినిధి కృష్ణాజిల్లా అవనిగడ్డ మండలం పులిగడ్డ జాతీయ రహదారి 216 పై సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో తెనాలికి చెందిన నలుగురు దుర్మరణం చెందారు. ఈ ఘటన లో మృతి చెందినవారు గిడుగు రవీంద్రబాబు 55, అరుణ 50, సాత్విక 5, 21 రోజులు శిశువు ఉన్నారు. గిడుగు సందీప్, పల్లవి చికిత్స పొందుతున్నారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందటంతో తెనాలిలో విషాద సాయిలు అలముకున్నాయి. తెనాలికి చెందిన రవీంద్ర మనవడు 21 రోజుల పసికందు నామకరణం నిమిత్తం మోపిదేవి వెళుతుండగా కారు ప్రమాదం జరిగింది. మంగళవారం వీరి భౌతిక కాయలను స్వస్థలం తెనాలి చెంచుపేటలో ఉంచారు. మృత దేహాలను చూసి స్థానికులు కన్నీటి పర్యంత మయ్యారు.

# శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం : బిజెపి శ్రేణులు

శేరిలింగంపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి గచ్చిబౌలి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను పరిరక్షించేందుకు పాటుపడుతున్న విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేతను అడ్డుకోవడం,యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని వ్యతిరేకించడం కోసం బయలుదేరిన భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు, బీజేవైయం నాయకులు,ప్రజా ప్రతినిధులకు సంఘీభావం తెలిపేందుకు ప్రయత్నించిన రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని ప్రభుత్వం గోపనపల్లిలో వారి నివాసాల్లో ప్రభుత్వం హౌస్ అరెస్టు దురదృష్టకరమైన చర్య. ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి చెందిన 400 ఎకరాల భూముల అమ్మకం ప్రయత్నాలను అడ్డుకున్న విద్యార్థులను ఉగాది పండగ రోజున అక్రమంగా నిర్బంధించడం కాంగ్రెస్ అరాచక పాలనకు అద్దం పడుతున్నది. ప్రజాస్వామిక విలువలకు తూట్లు పొడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిజస్వరూపం బట్టబయలైంది. అరెస్టు చేసిన యూనివర్సిటీ విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థుల పైన యూనివర్సిటీ భూముల పైన రాజకీయం చేస్తున్నది.వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలి.గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగి ఒక కాంక్రీట్ జంగిల్‌గా మారింది.భారత దేశంలోని ఏ నగరంలో కూడా అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయి.పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మరియు దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే.ఈ 400 ఎకరాలను అమ్మే ముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావం పైన అధ్యయనం చేయాలని అడుగుతున్నారు.2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది. కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది తెలిపారు.కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగిల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నది.ఈ భూములపై మొన్నీమధ్యే 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ



భూములను అమ్మి రూ. 30 వేల కోట్ల రూపాయలను సేకరించాలని ప్రయత్నం చేస్తుంది తెలిపారు.రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండా పైన ఉన్నాడు. ఫ్యూచర్ సిటీ 50 వేల ఎకరాలలో కడతామని చెప్పి ప్రచారం చేసుకుంటున్నారు.ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారు. 45000 ఎకరాలు ప్రభుత్వానికి అందుబాటులో వచ్చే ఈ తరుణంలో 400 ఎకరాలపైన ఎందుకు ఇంత దారుణంగా దాష్టీకంగా వ్యవహరిస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలి.అడ్డమొచ్చిన విద్యార్థులను, ఆడబిడ్డలను లాగి పడేసి దుస్తులను చించి మరీ దుశ్శాసనుడి మాదిరి వ్యవహరించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెగబడుతున్నది.ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చిన మీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉండాల్సిన అవసరం లేదా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూముల పైన చేస్తున్న రాజకీయం వలన ఇబ్బందులు పడుతున్న పిల్లలు ,పర్యావరణం, వన్యప్రాణుల రోదనలు మీకు వినిపించడం లేదా. విద్యార్థులకు మా పార్టీ తరఫున భరోసా ఇచ్చాము. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బుచ్చిరెడ్డి, వరప్రసాద్, మారం వెంకట్, డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ , సీనియర్ నాయకులు సురేష్ మల్లేష్, మహేష్, అభిషేక్, సాయి మురళి, స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తెనాలిలో ఒంగోలు జాతి ఎడ్ల బండ లాగుడు పోటీలు.



తెనాలి.నివాస్ న్యూస్ ప్రతినిధి కృష్ణా గుంటూరు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆహ్వానం స్వీకరించి తెనాలి మార్కెట్ యార్డ్ లోజరుగుతున్న ఒంగోలు జాతిఎడ్ల బండలాగుడు,అందాలపోటీలకు అతిథిగా విచ్చేసిన జులా కంటి బ్రహ్మానందరెడ్డి, వంగా సాంబి రెడ్డి, తదితరులు వచ్చి ఉన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం : జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించిందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంగళవారం నల్లగండ్ల లోని రేషన్ దుకాణంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ పేదలకు పంపిణీ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసే పథకాన్ని సీఎం .రేవంత్ రెడ్డి మంత్రులు ఉగాది సందర్భంగా హుజూర్ నగర్ వేదికగా ప్రారంభించారని అన్నారు. రాష్ట్రంలోని పేదలందరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని.రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ప్రజాప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందించబోతోందని అన్నారు.నేడు ఏప్రిల్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని. ఇప్పటివరకు పంపిణీ చేస్తున్న దొడ్డుబియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయడం కోసం రూ.2,800 కోట్ల కేటాయించిందని తెలిపారు.రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏడాదికి 24 లక్షల మెట్రిక్ టన్నుల




బియ్యం అవసరం, ఏడాదిలో రెండు సీజన్లలో సేకరించే సన్నధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి,కిరణ్,కుమార్,ముకుంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

అరకులోయ: నివాస్ న్యూస్ ప్రతినిధి పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి సంఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ అరకులోయ కేంద్రంలో సోమవారం యునైటెడ్ ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక పెట్రోల్ బంక్ నుంచి శాంతి ర్యాలీ నిర్వహించి ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు మాట్లాడుతూ, పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి చెంది ఐదు రోజులైనా ఇప్పటికీ దోషులు ఎవరో గుర్తించకపోవడం విచారకరమన్నారు. ప్రవీణ్ పగడాలహత్యకు గురయినట్లు భావిస్తున్నట్లు వారు అన్నారు. పథకం ప్రకారం క్రైస్తవులపై దాడులు చేసే వారిపై కఠినంగా శిక్షించి రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ శాంతి ర్యాలీలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ పాల్గొని తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిబిఎం ఫీల్డ్ డైరెక్టర్ బిస్సప్ వేయిన్ జోసెఫ్, యునైటెడ్ ఫాస్ట్ ఫెలోషిప్ ప్రతినిధులు, సంజీవ్ కుమార్, పట్టాసి షద్రక్, బిషప్ డాక్టర్ విజరు డానియల్ మోడీ, ప్రసాద్ పాల్, జాన్ ప్రకాష్, కొర శెట్టి బాబురావు, సమూయేలు, బురిడీ ఆనంద్ రావు, ఒలేసి బాబురావు, మదన్, రాజేష్, రవి పాల్గొన్నారు.

పాడేరు టౌన్: పాస్టర్ ప్రవీణ్ పగడాల కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని, మతిపై అనుమానాలను నివత్తి చేసి క్రైస్తవులకు న్యాయం చేయాలని క్రైస్తవ నాయకులు ఆర్.జాన్, ఎం.బాబూరావు డిమాండ్ చేశారు. హైదరాబాదుకు చెందిన పాస్టర్ ప్రవీణ్ ఆత్మకు శాంతి కలగాలని పాడేరు పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, యునైటెడ్ క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ (యుసివైఎ) సంయుక్త ఆధ్వర్యంలో క్రైస్తవులు అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఆదివారం సంతాప శాంతి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సష్టించిన పాస్టర్ అనుమానాస్పద మతి ఘటనపై నెలకొన్న పలు అనుమానాలపై ప్రభుత్వం



స్పష్టత ఇచ్చి క్రైస్తవుల్లో మనోధైర్యాన్ని నెలకొల్పాలని కోరారు. పట్టణంలోని పిఎంఆర్‌సి కూడలి నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ కూడలి మీదుగా సుంద్రుపుట్టు జంక్షన్ కు చేరుకుని, అక్కడ నుంచి తిరిగి పాత బస్టాండ్ అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ సాగింది. పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.సాల్మన్ రాజు, ఎం.డానియల్, బిషప్ దైవకప చిక్కాల, పాస్టర్స్ పి.ఫ్రెడ్రిక్, వైవై రత్నం, జి.తిమోతి, వి.మత్స్య రాజు, ఎస్.అబ్రహాం, పి.కృపావరం, జి.రామారావు, పి.దేవిడ్, యుసివైఎ ప్రతినిధులు బి.ఎలీషా, కె.భాస్కరరావు, కె.సత్యారావు, కె.సుజిత్, సైమన్, ఎం.స్టీవెన్ శ్రీనివాస్, డి.రవికుమార్, సంజీవ్, గ్లోరియస్, రాకేష్ పాల్గొన్నారు.

చింతపల్లి : పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతిపై పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని షారోమ్ టీమ్ మత బోధకుడు దేవిడ్ రాజు డిమాండ్ చేశారు. సోమవారం షారోమ్ టీమ్ ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ కూడలి నుండి సంత బయలు వీధి వరకు భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దేవిడ్ రాజు మాట్లాడుతూ,ఆయన మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, షారోమ్ టీమ్ సభ్యులు ఎస్.వనరాజు, ఆర్.సత్యనారాయణ (అర్జున్) తదితరులు పాల్గొన్నారు.

చింతూరు. : పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యపై పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహించాలని క్రైస్తవులపై దాడులను నిలవరించాలని పలువురు పాస్టర్లు డిమాండ్ చేశారు. రత్నాపురం నుంచి చింతూరు వరకు ర్యాలీ చేపట్టి చింతూరులో మానవహారం నిర్వహించారు. . ఈ సందర్భంగా డివిజన్‌లోని పలువులు పాస్టర్లు మాట్లాడుతూ ప్రవీణ్‌ది హత్యా? లేకుంటే ప్రమాదమా నిర్ధారించాలని డిమాండ్ చేశారు. క్రైస్తవులపై దాడులను నిలువరింప చేయాలని కోరారు.కార్యక్రమంలో చింతూరు, వర రామచంద్రపురం, కూనవరం, ఎటపాక మండలాల పాస్టర్ల సంఘాలు పాల్గొన్నాయి

మారేడుమిల్లి : పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపంగా మారేడుమిల్లి మండల పాస్టర్స్ ఫెలోషిఫ్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, కూడలిలో మానవహారంగా ఏర్పడి నివాళలర్పించారు. పాస్టర్ కుటుంబానికి ఓదార్పు కలగజేయాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్స్ ఫెలోషిఫ్ అధ్యక్షుడు సి.శామ్యూల్ మాట్లాడుతూ ప్రవీణ్ అకాల మరణం క్రైస్తవ లోకాన్ని కలిసి వేసిందని, ఆయన సేవలు ఎనలేనివని కొనియాడారు.ఒక మంచి క్రైస్తవ బోధకుడిని కోల్పోయామని విచారం వ్యక్తంచేశారు. ప్రవీణ్ మృతితో హైదరాబాద్ ఎందరో అనాధ పిల్లలు దిక్కులేని వారిగా మారారన్నారు. కార్యక్రమంలో మారేడుమిల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవాధ్యక్షుడు బి ప్రభాకరరావు, బిషప్ గొర్లె శ్రీకాంత్, కె.జాకోబ్, జాన్‌రత్న ప్రకాష్‌రెడ్డి, ఎల్.రవికుమార్, సిఎస్ఐ పాస్టర్స్ చైర్మన్ చిన్నం సుభాకర్, పలువురు పాస్టర్లు, క్రైస్తవ పెద్దలు క్రైస్తవులు పాల్గొన్నారు.

# మా గిరి గ్రామాలకు కరెంటు ఇవ్వండయ్యా..!

దేవరపల్లి (అనకాపల్లి)నివాస్ న్యూస్ ప్రతినిధి దేవరపల్లి మండలంలోని చింతలపూడి పంచాయతీ శివారు గ్రామాలైన కొక్కులబంద, జారురాయి కొత్త వలస పివిటిజి ఆదివాసీ గిరిజన గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ మంగళవారం అదే గ్రామంలో గిరిజనులు అడ్డకాలు టోపీలు పెట్టుకొని మోకాళ్ళపై కూర్చొని చేతులు జోడించి నిరసన తెలిపారు. వీరికి మద్దతుగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.టి. దొర నిరసనలో పాల్గొని మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికీ గిరిజన గ్రామాలకు కరెంటు లేక పోవడం చాలా దుర్మార్గమైన పరిస్థితి అని అన్నారు. సుమారు రెండు గ్రామాలు కలిపి ఏడు కుటుంబాలుగా నివసిస్తున్నారని తెలిపారు. జనాభా ప్రాతిపదికన 20 కుటుంబాలవారు నివసిస్తున్నారని అన్నారు. చదువుకునే పిల్లలు ఏడుగురు పిల్లలు ఉన్నారని తెలిపారు. ఈ గ్రామాలకు కరెంటు సౌకర్యం కల్పించాలని అనేకసార్లు ఫిర్యాదు చేసారని, విద్యుత్ సౌకర్యం లేకపోవడం వలన పాములు అడవి జంతువుల భయంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తమ గ్రామాలకు తాతలు మారినా ముత్తాతలు మారినా గిరిజన గ్రామ ప్రజల బతుకులు మారటం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఈ గిరి శిఖర గ్రామాలకు కరెంట్ సౌకర్యం కల్పించాలని కోరారు. సమస్య పరిష్కారం చేయకపోతే జిల్లా కలెక్టర్



దగ్గరికి వెళ్లి తమ గిరిజన గ్రామాలకు సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో బోయిన రామన్న, పాలక అన్నయ్య, పాతబోయిన బుచ్చన్న, పాలి పెదగంగులు, పాలు సన్యాసిరావు, కొర్ర డోంబు, కిలో శివరాజ్ అదికసంఖ్యలో గిరిజనులు మహిళలు పాల్గొన్నారు.

# శారదా పీఠం ఆక్రమణల తొలగింపులో ఉదాసీనత

నివాస్ న్యూస్ ప్రతినిధి విశాఖ కలెక్టరేట్: శారదాపీఠం ఆక్రమణ తొలగింపులో అధికారుల ఉదాశీన వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని తెలుగు శక్తి అధ్యక్షుడు బివి రామ్ ఆరోపించారు. సోమవారం టిడిపి కార్యాలయంలో రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్, జనసేనకార్యాలయంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌లను విడివిడిగా కలుసుకొని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బివి.రామ్ మాట్లాడుతూ, నేటికీ చాలామంది ప్రభుత్వ అధికారులు వైఎస్ జగన్ భజన చేస్తున్నారని, అందుకు నిదర్శనమే శారదాపీఠం ఆక్రమణల తొలగింపుల్లో నిర్లక్ష్యమని మంత్రులకు వివరించారు. అధికారుల వైఖరి కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేవిగా ఉన్నాయన్నారు.శారదా పీఠం భూఆక్రమణ వాస్తవమని గుర్తించి, నోటీసిచ్చిన అధికారులు, సమాధానం ఇచ్చేందుకు మూడు వారాల గడువు కావాలని శారదాపీఠం కోరిన వెంటనే పెందుర్తి తహసీల్దార్ అంగీకరించడం సబబు



కాదన్నారు. తక్షణం ఈ వ్యవహారంపై మంత్రులు జోక్యం చేసుకొని, శారదా పీఠం ఆక్రమణలు తొలగించాలని కోరారు. అధికారులు ఇప్పటికీ వైసిపికి ఎందుకు కొమ్ముకాస్తున్నారో అర్థం కావడం లేదన్నారు

# గొంతెండిపోతోంది.. పట్టించుకోరా?

దేవరాపల్లి:నివాస్ న్యూస్ ప్రతినిధి మండలంలోని వాలాబు గిరిజన పంచాయతీ శివారు కొత్తూరు, కెటిపాలెం గ్రామాల్లో నెల రోజులుగా తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సోమావరం స్థానిక గిరిజన మహిళలు కుళాయిల వద్ద ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, రెండు గ్రామాల్లో సుమారు 20 కుటుంబాల గిరిజనులు జీవనం సాగిస్తున్నారని, అయితే, రెండు గ్రామాల కుళాయిలకు తాగునీటిని సరఫరా చేసే పైపులైను నుంచి నీరు రాక పోవడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో వేరొకరి పామాయిల్ తోటలో బోరు నీరు వదిలనప్పుడు అక్కడ నుంచి తెచ్చుకుంటున్నామని వాపోతున్నారు.పామాయిల్ తోట రైతు నీరు వదలకపోతే, ఆరోజుకు ఇబ్బందులు పడక తప్పడం లేదని ఆవేదన చెందుతున్నారు. వేసవి కావడంతో నీటి అవసరాలు పెరిగాయని, అయితే నెలరోజులుగా నీరు మాత్రం అందక నానా అవస్థలు పడుతూ, సంబంధిత అధికారులకు, సిబ్బంది



మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సౌకర్యం కల్పించాలని వేడుకుంటున్నారు.

# పి-4 వల్ల పేదలకు ఒరిగేదేమీ లేదు : అంబటి

గుంటూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి సిఎం చంద్రబాబు ప్రచార ఆర్భాటమే గాని ప్రజలకు ఒరగబెట్టేదేమీ లేదని మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. గుంటూరులోని తన కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అధికారంలోకి వస్తే సంపద సృష్టించి పేదలకు పంచుతానని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు కొత్తగా పి-4 అంటూ మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో 1.40 కోట్ల కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నాయని, ఇందుకు బియ్యం కార్డులే సాక్ష్యమని, వీరందరినీ ఆదుకోవడానికి ఆదాయపన్ను కడుతున్న 8.65 లక్షలమంది సహకరించాలని చంద్రబాబు కోరడం విడ్డూరంగా ఉందని అన్నారు. 2014-19 మధ్య కాలంలో కూడా ఉన్నతాధికారులు, ధనికులను గ్రామాలను దత్తత తీసుకుంటున్నారని పెద్ద ఎత్తున ప్రచార ఆర్భాటం చేసినా ఆచరణలో ఎక్కడా ఎవ్వరూ దత్తత తీసుకుని అభివృద్ధి చేయలేదని చెప్పారు. ఇప్పుడు పేదలను ఆదుకునే పేరుతో పి-4 అంటూ పారిశ్రామిక వేత్తలను, కాంట్రాక్టర్లను పిలిపించి హడావుడి చేయడం తప్ప ప్రజలకు జరిగేదేమీ ఉండదన్నారు. ఎన్నికల మేనిఫెస్టో, సూపర్-6 పథకాలను ఎగ్గొట్టేందుకు ఈ హడావుడి చేస్తున్నారని ఎద్దేవ చేశారు.

# విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ప్లాంటేషన్ ప్రోగ్రామ్






నివాస్ న్యూస్ ప్రతినిధి చేబ్రోలు: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నారాకోడూరులోని సీఎంఎస్ చిల్డ్రన్ హోమ్‌లో ప్లాంటేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీఎంఎస్ చిల్డ్రన్ హోమ్‌లో మొక్కలు నాటడంతో పాటు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పెన్నులు, బుక్స్, టవాళ్లు, ఇతర విద్యాసామాగ్రిని అందజేసామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కలిగించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కళాశాలలోని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మొక్కల ప్లాంటేషన్ కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఎన్ఎస్ఎస్ అనేది యువతలో సామాజిక బాధ్యతలు పెంచే ముఖ్యమైన పాత్రను పోషిస్తుందన్నారు. అంతేకాకుండా దేశంలో యువతకు సేవా కార్యాలయాలపై అవగాహన కలిగేలా, సామాజిక చైతన్యం పెంచే మార్గంగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సెంట్రల్ డెల్టాకు గుండెకాయ లొల్ల లాకుల సిస్టమ్

## వాటి ఆధునీకరణకు అందరూ కృషి చేయాలి
## నియోజకవర్గ డిస్టిబ్యూటరీ,సాగునీటి సంఘాల సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు
## సమావేశంలో పాల్గొన్న డీసీ చైర్మన్ గుబ్బల,వైస్ చైర్మన్ కరుటూరి,ఇరిగేషన్ అధికారులు,కమిటీల చైర్మెన్ లు

అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి సెంట్రల్ డెల్టాకు సాగునీరు అందించడంలో ఆనాడు అపరభగీరథుడు కాటన్ మహాశయుడు నిర్మించిన లొల్ల లాకుల సిస్టమ్ గుండెకాయ లాంటిదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు.ఆత్రేయపురం లొల్ల లాకుల వద్ద ఏర్పాటు చేసిన వాటర్ డిస్టిబ్యూటరీ,సాగునీటి సంఘాల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామికంగా అభివృద్ధి లేని మన జిల్లా వాసులంతా వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్నామని అన్నారు.సాగునీటిపై ఆధారపడి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవడం ప్రధానమైన లొల్ల లాకుల ఆధునీకరణ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,సంబంధిత శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు ను ప్రత్యేకంగా కోరడం జరిగిందని,మన జిల్లా ఇంచార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఇందుకు పూర్తి సహకారం అందిస్తున్నారని చెప్పారు.తద్వారా వ్యవసాయం అభివృద్ధి చెందితే రైతులు బాగుపడతారని, రైతాంగం పై ఆధార పడిన అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందన్నారు.అలాగే మరో ప్రక్కన టూరిజంకు అనువుగా ఉన్న ప్రాంతాలు మన కోనసీమలో చాలా ఉన్నాయని ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని కూడా ముఖ్యమంత్రిని ఆయా శాఖ మంత్రిని కోరడం జరిగిందని అందుకు అనుగుణంగా అడుగులు కూడా పడుతున్నాయని వివరించారు.ఈ అభివృద్ధి కోసం నా వంతు సంపూర్ణ కృషి చేస్తానని అలాగే రైతుల సమస్యల పట్ల కమిటీల చైర్మెన్ లు పని చేయాలని ఎమ్మెల్యే సత్యానందరావు సూచించారు.జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,గోదావరి సెంట్రల్ డెల్టా చైర్మెన్ గుబ్బల శ్రీనివాస్,వైస్ చైర్మెన్ కరుటూరి నరసింహారావు,ఆకుల రామకృష్ణ,కేవీ సత్యనారాయణ రెడ్డి,ఇరిగేషన్ అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఇటీవల కొత్తపేట నియోజకవర్గంలో చైర్మెన్ లుగా ఎన్నికైన అందరినీ సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుంటూరు నందు 19 వ బ్యాచ్ శిక్షణ తరగతులు ప్రారంభం




నివాస్ న్యూస్ ప్రతినిధి గుంటూరు – ఏపీ స్టేట్ బ్యూరో : ది.01.04.2025 న గుంటూరు పార్లమెంట్ పరిధిలోని ఏ.పి.యస్.ఆర్.టి.సి. హెవీ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ స్కూల్, గుంటూరు నందు 19 వ బ్యాచ్ శిక్షణ తరగతులను షేక్ అబ్దుల్ సలామ్, ప్రిన్సిపాల్ ప్రారంభించినారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధి గా యం.రవికాంత్,గుంటూరు జిల్లా ప్రజా రవాణా అధికారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా యం.రవికాంత్,గుంటూరు జిల్లా ప్రజా రవాణా అధికారి మాట్లాడుతూ ఏ.పి.యస్.ఆర్.టి.సి. హెవీ డ్రైవింగ్ స్కూల్ లో 25 సంవత్సరముల అనుభవం కలిగిన ఎస్ ది ఐ లచే నాణ్యమైన శిక్షణను అందిస్తున్నారు, శిక్షణ పొందే అభ్యర్థులు రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని, డ్రైవింగ్ చేసే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడరాదని, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని, శిక్షణ ఇచ్చే వారు చెప్పే ఇంధనం పొదుపు చేయు డ్రైవింగ్ అలవాట్లను అలవర్చుకొని తదనుగుణంగా ఇంధనం పొదుపు చేసి అధికారుల ప్రశంసలు పొందగలరని సూచించారు. డ్రైవింగ్ తరగతులకు ప్రతిరోజు హాజరై, డ్రైవింగ్ చేసే సమయంలో సమయస్పూర్తిగా వ్యవహరిస్తూ ప్రమాద రహిత డ్రైవింగ్ చేయాలని సూచనచేసినారు. హెవీ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ స్కూల్, గుంటూరు ప్రిన్సిపల్ యస్.కె.అబ్దుల్ సలామ్ మాట్లాడుతూ ఆర్.టి.సి. హెవీ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ స్కూల్ నందు శిక్షణ పొందడం హర్షించతగిన విషయముగా తెలిపారు. ప్రతిరోజు ఒక గంట వాహనం యొక్క వివిధ భాగాల గురించి వాటి పనితీరు గురించి, వివిధ రకాల రోడ్ల గురించి, రోడ్ల పైన ఉండే రోడ్డు సిగ్నల్ సూచీకల మార్క్ ల గురించి, రోడ్లకు సంబంధించిన సిగ్నల్ బోర్డుల ప్రాధాన్యత గురించి వివరించినారు. ఎదురుగా వచ్చే వాహనాలను గమనిస్తూ ఎటువంటి ప్రమాదములు జరగకుండా చూసుకోవలసినదిగా పలు సూచనలు చేసినారు మరియు ఘాట్ రోడ్డునందు కూడా ఎటువంటి భయం లేకుండా నడుపుటకు శిక్షణ ఇచ్చుచున్నట్లుగా తెలియజేసియున్నారు. హెవీ డ్రైవింగ్ శిక్షణ పొందిన డ్రైవర్లకు ఉపాధి అవకాశములు కలుగుచున్నవని, సదరు డ్రైవర్లు 108 వాహనములలో, ఏ.పి.యస్.ఆర్.టి.సి. లో ఆన్ కాల్ డ్రైవర్ లుగా, హైర్ బస్ డ్రైవర్లుగా పనిచేయుచు కుటుంబ పోషణ చేసుకొనుటకు అవకాశములు ఉన్నవని తెలిపారు.20 వ బ్యాచ్ కు ప్రవేశములు పొందగోరు డ్రైవర్లు ఈ నెంబర్ 8897371003, 6281104921 లను సంప్రదించగలరు.

# సామాజిక పెన్షన్ పంపిణీ - దుర్గిలో జిల్లా కలెక్టర్ పర్యటన

పల్నాడు జిల్లా :నివాస్ న్యూస్ ప్రతినిధిరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా నెలవారి పించన్ల పథకంలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు దుర్గి మండలంలో పర్యటించి స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పించన్లు అందించే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురి లబ్ధిదారులకు పించన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గబ్రు నాయక్, మండల రెవెన్యూ అధికారి ఫణి కుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హిట్ బ్యూటీ నడుము నాభి అందాలతో మతి పోగొడుతోంది బాబోయ్



ఇచట వాహనాలు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయిన అందాల ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి 2022 లో హిట్ 2 తో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం తమిళ సినిమాలో నటిస్తున్న ఈ అమ్మడు ముందు ముందు తెలుగు లో మరిన్ని సినిమాలు చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ అందాల ముద్దుగుమ్మ 2018 సంవత్సరంలో ఫెమినా మిస్ ఇండియా గా ఎంపిక అయిన విషయం తెల్సిందే. అందాల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారు ఎక్కువ శాతం హీరోయిన్స్ గా రాణించలేకపోయారు. కొద్ది మంది మాత్రమే బాలీవుడ్ లో సెటిల్ అయ్యారు. ఇప్పుడు వారిలో మీనాక్షి చౌదరి కూడా నిలిచింది. మీనాక్షి చౌదరి సినిమాల్లో అందాల విందు చేసినా చేయకున్నా సోషల్ మీడియాలో మాత్రం ఓ రేంజ్ లో అందాల విందు చేస్తూ ఉంటుంది. క్లీ వేజ్ షో మొదలుకుని థైస్ ఎక్స్ పోజ్ చేస్తూ నడుము నాభి అందాలను చూపించే వరకు అన్ని విషయాల్లో కూడా ఆమె ముందు ఉంటుంది అంటూ గత ఫొటోలు చూస్తే అర్థం అవుతుంది. తాజాగా మరోసారి మీనాక్షి ఈ ఫొటోలో నడుము నాభి అందాన్ని చూపిస్తూ కుర్రకారును రెచ్చగొడుతోంది. ఇక ఈ అమ్మడి యొక్క క్లీ వేజ్ షో కు మతిపోయినంత పని అవుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఈ స్థాయిలో అందాల విందు చేస్తే బాలీవుడ్ లో భవిష్యత్తులో చక్రం తిప్పడం ఖాయం అంటూ మీనాక్షి చౌదరి గురించి నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# తమన్నాని ఇంకా వదలట్లేదు..!


బాలీవుడ్ యాక్షన్ హీరో అజయ్ దేవగన్ చేస్తున్న రైడ్ 2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసిందట. రెండు దశాబ్దాల తర్వాత కూడా తన ఫాం కొనసాగిస్తూ హంగామా చేస్తుంది మిల్కీ బ్యూటీ తమన్నా. అమ్మడు ఇప్పటికి కూడా వరుస సినిమాలు చేస్తూ ఫ్యాన్స్ ని అలరిస్తుంది. త్వరలో ఓదెల 2 తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్న తమన్నా అటు బాలీవుడ్ లో కూడా అవకాశాలు అందుకుంటుంది. లేటెస్ట్ గా అమ్మడు బీ టౌన్ క్రేజీ సీక్వల్ లో స్పెషల్ సాంగ్ ఆఫర్ అందుకుందని టాక్. బాలీవుడ్ యాక్షన్ హీరో అజయ్ దేవగన్ చేస్తున్న రైడ్ 2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసిందట. డబ్బు తీసుకుని డేట్స్ ఇవ్వలేదంటూ హీరోపై నిర్మాణ సంస్థ ఫైర్ సౌత్ లో కూడా తమన్నా చాలా స్పెషల్ సాంగ్స్ చేసింది. స్టార్ హీరోయిన్ గా ఉంటూ ఐటం సాంగ్స్ చేసిన హీరోయిన్స్ లో తమన్నా ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంది. అదే విధంగా ఇప్పటికీ బాలీవుడ్ లో తమన్నా స్పెషల్ సాంగ్స్ చేస్తుంది. అజయ్ దేవగన్ రైడ్ 2లో తమన్నా సాంగ్ స్పెషల్ ఎట్రాక్షన్ కాబోతుందని తెలుస్తుంది. ఐతే



సినిమాలో ఈ సాంగ్ ను విజయ్ గంగూలి కంపోజ్ చేసినట్టు తెలుస్తుంది. తమన్నా చివరగా బాలీవుడ్ లో స్త్రీ 2 లో స్పెషల్ సాంగ్ చేసింది. రైడ్ 2 లో మరోసారి అమ్మడు తన సాంగ్ తో సర్ ప్రైజ్ చేయనుంది. రైడ్ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో ఆ సినిమా సీక్వె తో మరో క్రేజీ అటెంప్ట్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాను రాజ్ కుమార్ గుప్తా డైరెక్ట్ చేశారు. సినిమా మే 1న రిలీజ్ ప్లాన్ చేశారు. రైడ్ సినిమాను తెలుగులో రవితేజ మిస్టర్ బచ్చన్ గా రీమేక్ చేశాడు. కానీ ఆ సినిమా తెలుగు ఆడియన్స్ ని మెప్పించలేకపోయింది. ఐతే రైడ్ 2 సినిమాను తెలుగులో రీమేక్ చేసే ఛాన్స్ లు ఉన్నాయా అంటే కష్టమే అన్నట్టు పరిస్థుతులు కనబడుతున్నాయి. ఐతే రిలీజ్ తర్వాత నిజంగానే పాయింట్ బాగుంటే సినిమా చేసే ఛాన్స్ లు ఉండొచ్చు. ఇక కెరీర్ పరంగా తమన్నా మాత్రం వచ్చిన ఏ చిన్న ఛాన్స్ ని వదలట్లేదు. ఐతే కెరీర్ ఇలా ఉంటే అమ్మడు పర్సనల్ లైఫ్ లో రియల్ జోడీని ఫిక్స్ చేసుకుందని వార్తలు రాగా.. మళ్లీ వారి మధ్య దూరం పెరిగిందని టాక్. ఏది ఏమైనా 20 ఏళ్లుగా నటిగా తనను తాను ప్రూవ్ చేసుకుంటూ సక్సెస్ ఫుల్ కెరీర్ సాగిస్తుంది తమన్నా.

# సెల్ఫీ క్వీన్ ఊర్వశి భంగిమ కిల్లింగ్

ఇప్పుడు పసుపు రంగు బాడీ హగింగ్ డ్రెస్ ని తొడుక్కుని సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించింది. నిరంతరం ఏదో ఒక ప్రత్యేక విషయంతో ఊర్వశి వార్తల్లో నిలుస్తోంది. ఇంతకుముందు వివాదాస్పద వ్యాఖ్యలతో లేదా ఐటమ్ నంబర్లతో వెబ్ లో చర్చగా మారింది. ఇటీవల వరుస ఫోటోషూట్లతో చర్చల్లోకొస్తోంది. తాజాగా ఊర్వశి రౌతేలా తన బిజీ షెడ్యూల్ నుండి కొంత సమయం తీసుకుని పేదలకు ఆహారం అందించే ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది. ఆకలితో ఉన్నవారికి జిలేబీ వడ్డిస్తున్న వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసింది. ఊర్వశి భారీ సంఖ్యలో ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసింది. ఇప్పుడు పసుపు రంగు బాడీ హగింగ్ డ్రెస్ ని తొడుక్కుని సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించింది. ఊర్వశి నాభి అందాలను ఆవిష్కరించిన తీరు ఆకట్టుకోగా పలుచోట్ల ముత్యాలతో అలంకరణ మతులు చెడగొట్టింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. డాకు మహారాజ్ విజయంతో ఊర్వశి ప్రస్తుతం మోస్ట్ అవైటెడ్ సీక్వెల్ వెల్కమ్ 3 తో బిజీగా ఉంది. అహ్మద్ ఖాన్ దర్శకత్వంలో రూపొందిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో అక్షయ్ కుమార్, రవీనా టాండన్, దిశా పటాని, సునీల్ శెట్టి, లారా దత్తా, బాబీ డియోల్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, పరేష్ రావల్, అర్షద్ వార్సీ, రాజ్‌పాల్ యాదవ్, జానీ లివర్, శ్రేయాస్ తల్పాడే, తుషార్ కపూర్



తదితరులు నటిస్తున్నారు. ఈ సిరీస్ లో మొదటి చిత్రం దీని తర్వాత 2015లో వెల్కమ్ బ్యాక్ వచ్చింది. దీనితో పాటు ఊర్వశి వివేక్ చౌహాన్ నటించనుంది.

నివాస్ న్యూస్ సినిమా

# దేవకన్యలా.. మిత్రవిందగా.. బేబీ లుక్కు అదిరింది..



! అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. షార్ట్ ఫిలిమ్స్ తో కెరీర్ మొదలు పెట్టి ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ బేబీతో హీరోయిన్ గా సూపర్ హిట్ అందుకున్న భామ వైష్ణవి చైతన్య. అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. ఐతే సెకండ్ మూవీగా చేసిన లవ్ మీ సినిమా మాత్రం ఫెయిల్ అయ్యింది. అయినా సరే అమ్మడు ఏమాత్రం జోష్ తగ్గకుండా సినిమాలు చేస్తుంది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ తో జాక్ సినిమా చేస్తుంది వైష్ణవి చైతన్య. ఆ సినిమాలో సిద్ధు తో మంచి రొమాంటిక్ ఎంటర్టైనర్ గా సినిమా చేస్తున్నట్టుగా ఉంది. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో వస్తున్న సినిమా కాబట్టి వైష్ణవి చైతన్య లక్కీగా ఫీల్ అవుతుంది. ఇక సినిమాలతో పాటు సోషల్ మీడియాలో తన ఫోటో షూట్స్ తో అలరిస్తుంది వైష్ణవి చైతన్య. రకరకాల ఫోటో షూట్స్ తో ఫ్యాన్స్ ని మెప్పిస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు దేవకన్యగా మారి ఫోటో షూట్ చేసింది. పండగ వైబ్ ని మరింత పెంచేలా వైష్ణవి లుక్ ఉంది. ముఖ్యంగా ఒక మహారాణి లుక్ తో కనిపిస్తుంది వైష్ణవి చైతన్య. ఈ ఫోటోలు చూసిన చాలామంది మగధీరలో మిత్రవిందకు ఏమాత్రం తీసిపోదనేలా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. నిజమే అమ్మడి ఫోటో షూట్ ప్లానింగ్స్ ఎవరు ఇస్తున్నారో కానీ యువరాణి గెటప్ లో వైష్ణవి నిజంగానే దేవకన్యలానే కనిపిస్తుంది.